దివి నుంచి భువికి...

ఫ్యాషన్ 'షో'లు... కొత్త పుంతలు

న్యూస్‌టుడే, బంజారాహిల్స్

వారి నడక చూసి మయూరాలు సైతం నివ్వెరపోతాయి. వారి హొయలు తిలకిస్తే హంసలు సైతం ఔరా అని ఆశ్చర్యపోతాయి. వారి మొప్పుసొంపుల వరవళ్లు నిండు గోదావరిని సిగ్గుపడేలా చేస్తాయి. ఆ అందాల హోరుకు నయగారా జలపాతం సైతం మౌనముద్రదాలుస్తుంది. ఇక ర్యాంపు ముందు కూర్చున్న వారైతే పరవశించి తమను తామే మైమరచిపోతారు. అక్కడ ప్రదర్శితమయ్యే అంశం ఏదైనా సరే ఆహుతుల గుండెలకు హత్తుకుపోతుంది.... కచ్చితంగా ఇదే కోరుకుంటారు ఫ్యాషన్ షో నిర్వాహకులు. అందుకే ఒకనాడు ఆధునిక వస్త్రాలను పరిచయం చేసేందుకు నిర్వహించే ఫ్యాషన్ షోలు నేడు ఏ నూతన ఉత్పత్తుల ప్రారంభానికైనా చిరునామాలుగా మారాయి. శిక్షణ పొందిన మోడల్లే కాదు... సాధారణ గృహిణులు సైతం ర్యాంప్‌పై నడుస్తూ తామేమీ తక్కువ కాదని నిరూపిస్తుండడం నేడు సరికొత్త పోకడ.

ఫ్యాషన్ ప్రదర్శనలు నేడు నగరంలో కోకొల్లలుగా జరగడమే కాదు వాటి పరిధి సైతం మరింతగా విస్తృతమయింది. ఒకప్పుడు కేవలం దుస్తులకు సంబంధించిన నూతన ఆవిష్కరణలకు, సరికొత్త పోకడలకు మాత్రమే పరిమితమైనవి కాస్తా ఇప్పుడు 'కాదేదీ ప్రదర్శనకనర్హం' అన్న రీతిలో విజృంభిస్తున్నాయి.

ఫ్యాషన్ అంటేనే కొత్తదనం...

బహిరంగ విపణిలోకి కొత్తగా ప్రవేశించిన ప్రతి వస్తువూ ఫ్యాషన్ ప్రదర్శనకు అర్హమైనదని ప్రసిద్ధ కొరియోగ్రాఫర్ ఇమ్రాన్‌ఖాన్ అంటున్నారు. ఆయన ఇటీవలే బంజారాహిల్స్‌లో ప్రారంభమైన ఓ షోరూంలో కర్టెన్స్, బెడ్‌షీట్స్... సంబంధిత ఉత్పత్తులను మోడల్స్ చేత ప్రదర్శింపజేసారు. అందమైన యువతీయువకులు సహజంగానే ఆకర్షిస్తారని, వెలుగు జిలుగుల ర్యాంప్ మీద వాయ ప్రదర్శించే ఉత్పత్తులు తప్పనిసరిగా సందర్శకుల మదిని దోచుకుంటాయనేది ఫ్యాషన్ కన్సల్టెంట్‌లతో పాటు మార్కెట్ వర్గాల దృఢవిశ్వాసం. 'మోడల్స్ మా వెంచర్ పేర్లను ర్యాంప్‌పై ప్రదర్శిస్తున్నపుడు ఆహుతుల్లో బాగా ఆసక్తి కనపడింది" అని సుచిర్ ఇండియా డెవెలపర్స్' సి.ఇ.ఒ. వై.కిరణ్ తెలిపారు. ఇటీవల జూబ్లీహిల్స్‌లో తమ నూతన కార్యాలయం ప్రారంభ సందర్భంగా ఆయన ర్యాంప్ షో నిర్వహించి మోడల్స్ చేత తమ వెంచర్ల నమూనాలను ప్రదర్శింపజేశారు. ఇదే పంథాలో నగరంలో విభిన్న రకాల వ్యాపారాలు నిర్వహించేవారు ఫ్యాషన్ షోలను తమ ప్రచార సందడికే ఓ చక్కని మార్గంగా ఎంచుకుంటున్నారు. ప్రధాన కూడళ్లలో వెలుస్తోన్న షాపింగ్ మాల్స్ సైతం ఇదే ధోరణిలో పయనిస్తున్నాయి. తమ 'మాల్'లోని నూతన ఉత్పత్తులు, యాక్సెసరీస్‌లను వినియోగదారులకే ఆకర్షణీయమైన రీతిలో పరిచయం చేసేందుకు ఫ్యాషన్ షోని మించిన మార్గంలేదని వీటి నిర్వాహకులు భావిస్తున్నారు. "పందలాదిగ తరలివచ్చే వినియోగదార్ల దృష్టిని ఒకచోట కేంద్రీకరింపజేసే శక్తి ఫ్యాషన్ షోలకు మాత్రమే ఉంది" అని ఓ షాపింగ్ మాల్ మేనేజర్ త్రినాథ్ తెలిపారు.

కేశాల నుంచి కంప్యూటర్‌ల వరకూ...

బ్యూటీ పార్లర్‌లు, బారీస్థాయి హెయిర్ సెలూన్‌లు కూడా విభిన్న రకాల కేశాలంకరణ శైలులను ప్రదర్శించడానికి 'ఫ్యాషన్ షో'లు తరచుగా ఏర్పాటుచేస్తున్నాయి. 'వీవు' సోయగం ప్రదర్శించడానికి ఓ ఫిట్‌నెస్ సంస్థ, ల్యాప్‌టాప్‌ల ప్రదర్శనకు మరో షో రూం... ఇలా ప్రతివారూ మోడల్స్‌నూ ర్యాంప్‌నూ సిద్ధం చేస్తుండడంతో నగరం ఓ ఫ్యాషన్ సాగరంగా మారిపోతోంది.

సాధారణ గృహిణులు సైతం...

ఆదివారం రాత్రి ఓ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో సాధారణ గృహిణులు, విద్యార్థినులు సైతం ఫ్యాషన్ షోలో తమ ప్రతిభను చాటుకున్నారు. మోడళ్లకు తామేమీ తీసిపోమని నిరూపించారు.

22 వరకూ నడవనున్న హెరిటేజ్ స్టీమ్ ఇంజన్ రైలు

రైల్ నిలయం, అక్టోబరు 16 (న్యూస్‌టుడే): దక్షిణ మధ్య రైల్వే అధికార యంత్రాంగం రూబీ ఉత్సవాలను పురస్కరించుకొని సికింద్రాబాద్-ఫలక్‌నుమా, సికింద్రాబాద్-బొల్లారం మార్గాల్లో నడుపుతున్న ప్రత్యేక హెరిటేజ్ స్టీమ్ ఇంజిన్ రైళ్ల రాకపోకలను మరికొన్ని రోజుల పాటు పొడిగించాలని నిర్ణయించింది. ఈ నెల 18వ తేదీ నాటితో ముగించే ఈ రైళ్ల రాకపోకలను ఈ నెల 22వ తేదీ వరకూ నడపాలని నిర్ణయించినట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

రైల్వే రూబీ జూబ్లీ ఉత్సవాల్లో నేడు

రైల్వే రూబీ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సివిల్ డిఫెన్స్ వాలంటీర్ల ఆధ్వర్యంలో వివిధ విన్యాసాలను నిర్వహించనున్నారు. మంగళవారం నిర్వహించే కార్యక్రమాలివి...

★ ఉదయం 11.50 గంటలకు హెరిటేజ్ స్టీమ్ రైలు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి ప్రారంభమవుతుంది.

★ ఉదయం 10.30 గంటలకు రైల్ నిలయం ఆడిటోరియంలో అంతర్ డివిజనల్ సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తారు.

★ సాయంత్రం 5.00 గంటలకు రైల్‌నిలయం ప్రాంగణంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, సివిల్ డిఫెన్స్ వాలంటీర్ల బృందాలు విన్యాసాలు నిర్వహిస్తాయి.

కనబడుటలేదు

బుడ్డి జగన్మోహనరావు గారు

వయస్సు : 67 సం॥ ఎత్తు 5 '7" పై ఫోటోలోని వ్యక్తి ది. 1.8.06 నుండి కనబడుట లేదు. ఆచూకీ తెలిసిన వారు దయచేసి ఈ క్రింది ఫోన్ నెంబర్ల ద్వారా తెలియపర్చవలసినదిగా కోరుచున్నాము.

Cell: 9441655349, 0866-2545832

Welcome Home



We extend a very warm welcome to our
CEO, a Visionary & a Trend Setter in Real Estate Industry

Lion Dr. Y Kiron

After his successful participation in the seminar
organized by France Forum for Infrastructure,
at Paris & Switzerland

suchirindia
DEVELOPERS (P) LIMITED
Marketing Brigades

IAFFC
Indian Association of
Friendships with Foreign Countries